సామాజిక భద్రతా పథకాల్లో చేర్చాలి

- అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్
- బ్యాంకర్లతో సమావేశం

రుణ అంచనా ప్రణాళికను ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్‌రావు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 12 : జిల్లాలోని ప్రజలందరినీ సామాజిక భద్రతా పథకాల్లో చేర్చాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ బ్యాంకులను కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి 14, 15 తేదీల్లో శిల్పారామంలో జరిగే మహబూబ్‌నగర్ మహానగర మహోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు మాట్లాడుతూ రైతులు, యువత, మహిళలు, వీధి వ్యాపారులకు విరివిగా రుణాలు ఇవ్వాలన్నారు. అనంతరం 2025 –26 ఆర్థిక సంవత్సర ప్రణాళికను విడుదల చేశారు. సమావేశంలో ఆర్‌బీఐ ఏజీఎం తన్వాసంగ్మా, డీడీఎం షణ్ముక శర్మ, ఎల్‌డీఎం భాస్కర్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ సత్యనారాయణ, యూబీఐ డిప్యూటీ రీజినల్ మేనేజర్ మురళీకృష్ణ, ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ నర్మద, డీఆర్‌డీవో నర్సింహులు, పరిశ్రమలశాఖ జీఎం ప్రతాప్, పశుసంవర్ధకశాఖ జేడీ మధుసూదన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగ @ రూ.6,572

నవాబ్‌పేట, ఫిబ్రవరి 12 : స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం వేరుశనగ క్వింటాకు గరిష్ఠంగా ధర రూ.6,572 లభించినట్లు మార్కెట్ కార్యదర్శి రమేశ్‌కుమార్ తెలిపారు. కనిష్ఠంగా రూ.4,099 ధర పలికినట్లు వివరించారు. గురువారం ఒక్కరోజే మార్కెట్ యార్డుకు 2,357 బస్తాల వేరుశనగ ధాన్యం వచ్చినట్లు వివరించారు. కందులు, పెబ్బర్లకు కూడా టెండర్లు వేసి కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు.

స్థానిక ఎన్నికలను.. పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ సిక్తాపట్నాయక్

అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణ పేట, ఫిబ్రవరి 12 : పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. రిటర్నింగ్ అధికారులు, స్టేజ్ 1,2, సహాయ రిటర్నింగ్ అధికారులకు జిల్లా కేంద్రంలోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ సింగారంలో బుధవారం మొదటి దశ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నిబంధనలపై పూర్తి అవగాహన చేసుకొని తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్‌వోలు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుంచే సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే పంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నోటిఫికేషన్‌లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూట్నీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలన్నారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలన్నారు. అదేవిధంగా నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయం, విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయిస్తే, తగిన ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు.

శిక్షణ తరగతుల్లో ట్రైనీ కలెక్టర్ గరిమన రుల, అదనపు కలెక్టర్ బెన్ షాలం, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, డీఈవో గోవింద రాజు, ఆర్‌వోలు, సహాయ ఆర్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో నాణ్యమైన విద్యుత్ అందించాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీజీఎం ప్రభాకర్

నారాయణ పేట, ఫిబ్రవరి 12: వేసవిలో పెరిగే విద్యుత్ డిమాండ్‌కు సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీజీఎం ప్రభాకర్ సూచించారు. రానున్న వేసవిలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు ఉండకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై స్థానిక టీజీఎస్‌పీడీసీఎల్ నారాయణపేట జిల్లా పర్యవేక్షణ అధికారి ప్రభాకర్ నేతృత్వంలో ఎస్ఈ కార్యాలయంలో బుధవారం జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందస్తు ప్రణాళికలో భాగంగా వేసవిలో పెరిగే విద్యుత్ వాడకం తట్టుకునే విధంగా అదనంగా పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్ కోసం రూ.4కోట్లు, 11కేవీ లైన్ నిర్మాణం కోసం రూ.80లక్షలు, 33 కేవీ లైన్ ఏర్పాటు కోసం రూ.30లక్షలు, నూతన డీటీఆర్ ఏర్పాటుకు రూ.4.5లక్షలు ప్రణాళికలను ఎస్ఈ సంజీవ రెడ్డి రూపొందించారు. సమావేశంలో ప్రత్యేక చొరవ తీసుకుని విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా వనరులు సమకూర్చుకోవాలని సీజీఎం ప్రభాకర్ సూచించారు. కార్యక్రమంలో ఎమ్‌ఎన్‌పీడీఈ శ్రీనివాస్, డీఈటీ జితేందర్, ఆపరేషన్ డీఈ నర్సింహారావు, ఏడీఈ, ఏఈ, విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అనుచిత పోస్టులు పెడితే చర్యలు

- ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 12 : జిల్లాలో సామాజిక మాధ్యమాల ద్వారా విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు, దుష్ప్రచారం, ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ జానకి హెచ్చరించారు. ఎస్పీ మాట్లాడుతూ రాజకీయ, కుల, మత ప్రాంతీయ వివాదాలకు తావు ఇచ్చేలా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టా గ్రామ్ సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించేలా, ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్టు చేయడం, షేర్ చేయడం నేరంగా పరిగణించబడుతుందన్నారు. ఒక గ్రూప్‌లో ఇలాంటి పోస్టులు షేర్ అయితే, ఆ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణించబడుతారని తెలిపారు. ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. కాబట్టి సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చేలా ఉపయోగించుకోవాలని, నిబంధనలను అతిక్రమించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రభుత్వ పాఠశాల షెటర్లకు టెండర్లు

మహ్మదాబాద్, ఫిబ్రవరి 12 : ఆరు నెలల నుంచి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల షెట్టర్లపై వ్యాపారస్తులకు, గ్రామస్తులకు మధ్య ఉత్కంఠకు బుధవారం తెరపడింది. పాఠశాలకు చెందిన మొత్తం 28 షెట్టర్లు వ్యాపారం చేసుకునేందుకు టెండర్ల కోసం పోటీపడ్డారు. కలెక్టర్ ఆదేశాలతో అధికారులు పాఠశాల కమిటీని ఏర్పాటు చేసి అందులో చైర్మన్‌గా తాసీల్దార్ తిరుపతయ్య, మెంబర్లుగా ఇన్‌చార్జి ఎంపీడీవో నరేందర్‌రెడ్డి, మండల విద్యాధికారి రాజునాయక్, ఎస్సై శేఖర్‌రెడ్డిని తీర్మానించారు. 69 మంది టెండర్‌లో పాల్గొనగా, 28 షెట్టర్లకు రూ.కోటీ 87లక్షల 85వేలు పాఠశాలకు లభించాయి. టెండర్లు దక్కించుకున్న వారి నుంచి 25శాతం డబ్బులు పాఠశాలకు జమ చేయాలని, మిగతా వాటికి సమయాన్ని అధికారులు ఇచ్చారు. కార్యక్రమంలో తాసీల్దార్ తిరుపతయ్య, ఇన్‌చార్జి ఎంపీడీవో నరేందర్‌రెడ్డి, ఎంఈవో రాజునాయక్, ఉపాధ్యాయుడు వెంకటయ్య పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ పర్యటన

ముసాపేట(అడ్డాకుల), ఫిబ్రవరి 12: ముసాపేట, అడ్డాకుల మండలాలలో గత రెండు రోజులుగా కొనసాగుతున్న కేంద్ర ప్రభుత్వ సర్వేసుల, ఉద్యోగుల గ్రామ స్థాయి పర్యటన బుధవారం ముగిసింది. అడ్డాకుల మండలం కందూరు, ముసాపేట మండలం పోల్కం పల్లిలో అధికారులు పర్యటించి, ఉపాధి కూలీలతో మాట్లాడి పని ప్రదేశాల్లో సౌకర్యాలు తదితర అంశాల గురించి తెలుసుకున్నారు.

బలవంతపు భూసేకరణను నిలిపివేయాలి

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి

మక్తల్, ఫిబ్రవరి 12 : నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకానికి అవసరమైన భూములను సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న బలవంతపు భూసేకరణను వెంటనే నిలిపివేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి అన్నారు. నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకానికి కావాల్సిన భూములను రైతుల నుంచి బలవంతంగా తీసుకుంటూ, పోలీసుల పహరాలో రైతులను నిర్బంధించి అధికారులు చేస్తున్న సర్వేను వ్యతిరేకిస్తూ బుధవారం మక్తల్ మండలం కాట్రేపల్లి గ్రామాన్ని సీపీఎం బృందం సందర్శించి ప్రభుత్వం తీసుకుంటున్న భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకానికి అవసరమైన భూములను మక్తల్, ఊట్కూరు మండలాల్లోని కాట్రేపల్లి, తిప్రాస్‌పల్లి, బాపూర్, బాపనపల్లి తండాలో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది సర్వే అధికారులను తీసుకొచ్చి రైతుల పొలాల్లో జెండాలు పాతి భయభ్రాంతులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. బలవంతంగా భూములు తీసుకుంటే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గోవిందరాజ్, రైతులు రాజు, వెంకటేశ్, రవికుమార్ పాల్గొన్నారు.

నేడు అథ్లెటిక్ ఎంపికలు

మహబూబ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 12 : జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో గురువారం జిల్లా అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు అథ్లెటిక్ సంఘం జనరల్ సెక్రెటరీ శరత్‌చంద్ర బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. అండర్–14,16,18, 20 విభాగంలో ఎంపికైన బాలబాలికల జట్టు ఈనెల 18,19 తేదీల్లో హైదరాబాద్‌లోని ఉస్మాని యా యూనివర్సిటీ మైదానంలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

ఆసక్తి గల క్రీడాకారులు ఎస్ఎస్‌సీ మెమో, కుల ధ్రువపత్రంతో హాజరు కావాలన్నారు. వివరాలకు 94921 77535 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

రంగారెడ్డిగూడలో పల్లె దవాఖాన ప్రారంభం

పల్లె దవాఖానను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

జడ్చర్ల(రాజాపూర్), ఫిబ్రవరి 12 : రాజాపూర్ మండలంలోని రంగారెడ్డిగూడలో నూతనంగా పల్లె దవాఖానను నిర్మించగా, బుధవారం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పల్లె దవాఖానలు ఎంతో అవసరమన్నారు.

ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు శిక్షణ

పాలమూర్, ఫిబ్రవరి 12 : జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయంలో బుధవారం జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి రిటర్నింగ్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. నోటిఫికేషన్ జారీ నుంచి నామినేషన్ల స్వీకరణ, స్క్రూట్నీ, ఉపసంహర ణ, గుర్తుల కేటాయింపు, పోలింగ్, కౌంటింగ్ నిర్వహణపై అధికారులు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సీఈవో ముషాహిదాబేగం, సీఎంవో బాలుయాదవ్, మహేశ్, నాగరాజు, రవీందర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీడీ క్లినిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఎన్‌సీడీ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నారాయణ పేట, ఫిబ్రవరి 12 : నారాయణపేట జిల్లా ప్రభుత్వ జనరల్ దవాఖానలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్‌సీడీ క్లినిక్‌ను ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె దవాఖాన వైద్యులతో రోగులకు అందించే సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు సకాలంలో సేవలు, మందులు అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి సౌభాగ్యలక్ష్మి మాట్లాడుతూ 30 ఏండ్లు నిండిన వారు బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంకిషన్, జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ మల్లికార్జున్, ఆర్‌ఎంవో జయచంద్రమోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, దవాఖాన సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్‌స్టేషన్ల జాబితా విడుదల

హన్వాడ, ఫిబ్రవరి 12 : త్వరలో జరిగే ఎంపీటీసీ, జెడ్పీటీసీ పోలింగ్‌స్టేషన్ల తుది జాబితాలను బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యశోదరమ్మ మాట్లాడుతూ మండలంలో మొత్తం 14ఎంపీటీసీ, ఒక జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి బూత్‌ల ప్రకారం ఓటరు జాబితాను విడుదల చేయడం జరిగిందన్నారు. జాబితాను గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించినట్లు తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఓటరు జాబితాపై వివిధ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

- మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి



బాధితురాలిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

మహ్మదాబాద్, ఫిబ్రవరి 12 : బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని మంగంపేట్ తండాకు చెందిన విస్లావత్ హన్మిబాయి 20రోజుల నుంచి నిమ్స్ దవాఖానలో బ్రెయిన్ సర్జరీ కోసం డబ్బులు లేక ఇబ్బందులు పడుతుండడంతో మాజీ సర్పంచు గీతా పాండునాయక్ ద్వారా మహేశ్‌రెడ్డి విషయం తెలుసుకొని బాధితుడి నిబుధవారం పరామర్శించారు. హన్మిబాయి సర్జరీ కోసం ఎల్‌వోసీ అందజేసి నిమ్స్ ఆర్‌ఎంవోతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా మంగంపేట్ తండా ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

హామీలన్నీ అమలు చేస్తాం

- ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

మూసాపేట(అడ్డాకుల), ఫిబ్రవరి 12 : కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన హామీలన్నీ తప్పకుండా నేరవేరుస్తామని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి స్పష్టం చేశారు. అడ్డాకుల మండలంలోని కందూరు, గుడిబండ, పొన్నకల్, రాచాల, మూసాపేటతోపాటు, కొమిరెడ్డిపల్లి, నిజాలాపూర్, నందిపేట, వేముల తదతర గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్యే పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అడ్డాకుల, మూసాపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సొంత నిధులతో తయారు చేయించిన స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. మూసాపేటలో అండర్ పాస్ కావాలని మహిళలు ఎమ్మెల్యేను కోరారు. అదేవిధంగా మూసాపేట పాఠశాలలో వసతుల కల్పన కోసం అధ్యాపకులు వినతిపత్రం అందజేశారు. నాగిరెడ్డి, విజయ్‌మోహన్‌రెడ్డి, శ్రీహరి, శెట్టి శేఖర్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

తేది:12-02-2025

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, నా క్లయింటు పర్వతనేని రమేష్ తండ్రి శ్రీ పి. నారాయణ రావు నివాసము ప్లాట్.నెం. 28,రోడ్‌నెం.12, బంజార గ్రీన్‌కాలనీ, బంజారహిల్స్, హైదరాబాద్ గాలి తరపున జారీ చేయు బహిరంగ ప్రకటన ఏమనగా,

1)మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మం॥, చిట్యబోయనపల్లి గ్రామ శివారులో గల భూమి సర్వే నెం.2/ఆ1, విస్తీర్ణం ఎ:00.05 గుంటల భూమికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్ 2235/2007 గలదు.

పై కనబరచిన భూమి యొక్క హద్దులు :-

తూర్పు : N.H- 7. పడమర : శేరిలన్గంపల్లిరెడ్డి గారి భూమి. **ఉత్తరం:** కోట్ల కృష్ణరెడ్డి గారి భూమి. **దక్షిణము :** శేరిలన్గంపల్లి రెడ్డి గారి భూమి.

2)మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మం॥, మల్లె బోయినపల్లి గ్రామ శివారులో గల భూమి సర్వే నెం.84/ఉ.విస్తీర్ణం ఎ:00.23 గుంటల భూమికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్ 2236/2007 గలదు.

పై కనబరచిన భూమి యొక్క హద్దులు :-

తూర్పు : శేరిలన్గంపల్లిరెడ్డి గారి భూమి. **పడమర** : లోకిరేవు వేమరెడ్డి మలియు లోకిరేవు ధర్మరెడ్డి గారి భూమి. **ఉత్తరం:** కోట్ల కృష్ణరెడ్డి గారి భూమి. **దక్షిణము :** శేరిలన్గంపల్లిరెడ్డి గారి భూమి.

ఇప్పుడు ఒరిజినల్ డాక్యుమెంట్ నా క్లయింట్ వద్ద లభ్యముగా లేదు. ఇట్టి విషయమై తగు చర్య నిమిత్తం సంబంధిత పోలీసు వారికి దరఖాస్తు ఇవ్వగా Missing Certificate ఇచ్చి యున్నారు. కావున తెలియజేయునది ఏమనగా, ఇట్టి భూమిపై ఎవరికైన వ్యక్తులు, సంస్థలు, తదితర ములు ఏమైనా అభ్యంతరాలు, హక్కులు, క్లెయిములు ఉన్న యెడల క్రింది చిరునామాలో (7) రోజులలో తమ అభ్యంతరాలను, హక్కులను తగు దస్తావేజులతో సంప్రదించగలరు. మలియు ఎవరికైన అట్టి దస్తావేజు దొరికినచో క్రింది చిరునామాలో ఇవ్వ గలరు. భవిష్యత్తులో వచ్చు ఏదేని న్యాయపరమైన చిక్కులు, వివాదాలు నివారించుటకు ఇట్టి బహిరంగా ప్రకటన జారీ చేయునైనది.

శంకర్ నారాయణ ఝవార్, MBA, LLB., న్యాయవాది, చంద్రా గార్డెన్ కమాన్ దగ్గర, బాదేపల్లి జడ్చర్ల - 509 301, మహబూబ్‌నగర్ జిల్లా. ఫోన్ నం. 98495 73451

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Smt. Jayamma D/o Venkanna W/o Ganji Chennaiah, aged 50 years, Occ: House hold R/o H.No.2-144, Maddigatla Village, Bhoothpur Mandal, Mahabubnagar **Applicant / Borrower / Property holder** G.Srikanth S/o Ganji Chennaiah, aged 27 years, Occ: Business R/o H.No.2-144, Maddigatla Village, Bhoothpur Mandal,Mahabubnagar. **Co-Applicant / Joint Property holder,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్–1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్–1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

All that the part & parcel of residential house bearing No.2-144, block no.2, an extent 120sq. yards, situated within the limits of Maddigatla Village, Bhoothpur Mandal,Mahabubnagar Dist. **Bounded by: East:** wide road, **West:** House of Pittala Venkataiah, **North:** CC Road, **South:** Yuvajana Sangam Bhavan.

K. CHANDRA MOULI, B.Com., LLB Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

BEFORE THE HON'BLE SUB REGITRAR OF CHITS (O/o. DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS) AT : MAHABUBNAGAR
ARBITRATION CLAIM PETITION NO. 347 of 2024
Between:
KAPIL CHIT (HYDERABAD) PVT. LTD., Makthal Branch, Represented by its Legal Officer Sri M.Srinaiah. ...DISPUTANT
AND
Tekulapally Balraju & Others ...OPPONENTS No: 1 to 5
NOTICE
1. T.Balraj, S/o: T.Chenchalappa, Age: 39 years, Occ: PS Wife Agriculture Land Surety, R/o: H.No: 4-23, Karni, Makthal, Narayanpet Dist., Ph: 9959810814, Pin: 509208.
2. G.Raghuveer, S/o: Hanmanthu, Age: 37 years, Occ: IT Returns Surety & Sri Ranga Enterprises Amul Ice Cream Dealer, R/o: H.No: 4-25, Gasama Veedhi, Karni, Makthal, Narayanpet Dist., Ph: 9701487294, Pin: 509208.
3. Madhusudan Goud, S/o: Gopal Goud, Age: 45 years, Occ: IT Returns Surety & Sri Padmathi Traders, R/o: H.No: 6-12-1, Madhanpalli, Jaklair, Makthal, Narayanpet Dist., Ph: 9951173702, Pin: 509353.
4. G.Ramalingamma, W/o: T.Balraj, Age: 32 years, Occ: PS Wife Agriculture Land Surety, R/o: H.No: 4-23, Karni, Makthal, Narayanpet Dist., Ph: 9959810814, Pin: 509208.
5. K.Revathi, W/o: Satyanarayana, Age: 38 years, Occ: Chit Pledge FMKT01P-23, R/o: H.No: 1-20/1, Pareval, Panchadevpahad, Makthal, Narayanpet Dist., Ph: 6304534912, Pin: 509208.
...OPPONENTS No: 1 to 5
Where as the above Disputant have filed above Arbitration case. Against you and another by Disputant in Form No. XVII, Chapter XII and Section 64 of the Chit Funds Act, 1982 & Rule 45 of the T.S. Chit Fund Rules 2008. The said case stands posted on **22-02-2025** for your appearance . You are hereby directed to appear before the above Registrar on said date at 11-00 a.m. either in person or through Advocate, in default the matter will be decided on the material available on record.
//BY ORDER OF THE SUB-REGISTRAR OF CHITS//
Counsel for Disputant
MOHAMMED.AVEZ, Advocate
H.No: 1-6-61/F, Palsab Gutta, Mahabubnagar, **(Cell: 9848234978).**
Date: 10-02-2025

BEFORE THE HON'BLE SUB REGITRAR OF CHITS (O/o. DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS) AT : MAHABUBNAGAR
ARBITRATION CLAIM PETITION NO. 352 of 2024
Between:
KAPIL CHIT (HYDERABAD) PVT. LTD., Narayanpet Branch, Represented by its Legal Officer Sri M.Srinaiah. ...DISPUTANT
AND
Kyathan Ajay Kumar & Others ...OPPONENTS No: 1 to 5
NOTICE
1. K.Ajay Kumar, S/o. K.Raju, Age: 32 years, Occ: RMP Doctor at Narayanpet, R/o: H.No: 4-11-45/1, Ward-13, Lainwada, Narayanpet Dist., Pin: 509210.
2. N. Venkanna, S/o. N.Muthyalu, Age: 29 years, Occ: Assistant Statistical Officer, Tahsildar, Damargidda, Emp: 2250117, R/o: H.No: 4-15, Vellemala, Chityala, Nalgonda Dist., Pin 508114.
3. K.Ramesh Kumar, S/o. K.Pedda Devanna, Age: 46 years, Occ: IT returns, Surety, R/o: H.No: 2-4-56/57, Brhamanwadi, Narayanpet, 509210.
4. Puli Tilak Rathna, S/o. Sampath, Age: 29 years, Occ: Agriculture Extension Officer, Gr.II at Damargidda, Emp: 2249769, R/o: H.No: 2-56, Padmanagar, Chintakunta, Karimnagar Dist.-505001, Cell: 6305831409.
5. K.Raju, S/o. K.Narsimulu, Age: 32 years, Occ: PS Father Surety, R/o: H.No: 4-11-45/1, Ward-13, Lainwada, Narayanpet Dist., Pin: 509210.
...OPPONENTS No: 1 to 5
Where as the above Disputant have filed above Arbitration case. Against you and another by Disputant in Form No. XVII, Chapter XII and Section 64 of the Chit Funds Act, 1982 & Rule 45 of the T.S. Chit Fund Rules 2008. The said case stands posted on **22-02-2025** for your appearance . You are hereby directed to appear before the above Registrar on said date at 11-00 a.m. either in person or through Advocate, in default the matter will be decided on the material available on record.
//BY ORDER OF THE SUB-REGISTRAR OF CHITS//
Counsel for Disputant
MOHAMMED.AVEZ, Advocate
H.No: 1-6-61/F, Palsab Gutta, Mahabubnagar, **(Cell: 9848234978).**
Date: 10-02-2025

BEFORE THE HON'BLE SUB REGITRAR OF CHITS (O/o. DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS) AT : MAHABUBNAGAR
ARBITRATION CLAIM PETITION NO. 332 of 2024
Between:
KAPIL CHIT (HYDERABAD) PVT. LTD., Mahabubnagar1 Branch, Represented by its Legal Officer Sri M.Srinaiah. ...DISPUTANT
AND
Thakkannapally Srinivasulu & Others ...OPPONENTS No: 1 to 6
NOTICE
1. T.Srinivasulu, S/o: T.Gopal, Age: 32 years, Occ: Police Constable at PS Ghanapur, Emp: 1761423, R/o: H.No: 1-1, Autostand, Yedira, Mahabubnagar Dist., Ph: 9550461488, Pin: 509001.
2. S.Shyam Sunder Reddy, S/o: S.Gopal Reddy, Age: 47 years, Occ: Secondary Grade